


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

సోమవారం 19 మే 2025 - పేజీలు 8


# ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్..!

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగాలకు బదిలీలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది మే 16 నుంచి జూన్ రెండో తేదీ వరకు ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని తొలగిస్తూ గత నాలుగు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు పోస్టింగులకు సంబంధించిన మార్గదర్శకాలను ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి జారీ చేశారు. ఏపీలో జూన్ 3వ తేదీ నుంచి ఉద్యోగుల బదిలీలపై మళ్లీ నిషేధం అమల్లోకి వస్తుందని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మే 16 నుంచి జూన్ 2లోగా బదిలీ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. తాజా బదిలీల నుంచి ఉపాధ్యాయులు, పోలీసులు, ఎక్సైజ్ సిబ్బందిని మినహాయించారు. మే 31వ తేదీ నాటికి ఒకేచోట ఐదేళ్లు పనిచేసిన ఉద్యోగులు తప్పనిసరిగా వారు పనిచేసే స్థానాల నుంచి బదిలీ కావాల్సి ఉంటుంది. ఐదేళ్లు పూర్తికాని ఉద్యో గులు కూడా బదిలీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.ఏడాదిలోపు అంటే 2026 మే 31లోపు రిటైర్ అయ్యే ఉద్యోగులను బదిలీ చేయరు. వారు ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్నా ప్రస్తుత స్థానంలోనే కొనసాగిస్తారు. రిటైర్మెంట్ దగ్గర పడిన అభ్యర్థులు స్వయంగా కోరుకున్నా, పరిపాలన కారణాలతో బదిలీ చేయొచ్చు. ఉద్యోగి బదిలీ కోసం ఒక చోట అన్ని కేడర్లలో పనిచేసిన కాలాన్నియూనిట్‌గా పరిగణిస్తారు.

**మార్గదర్శకాలు జారీ**

- పదోన్నతులపై బదిలీలు తప్పనిసరి
- ఐదేళ్లు సర్వీస్ పూర్తయితే బదిలీ చేయాల్సిందే
- జూన్ 2. వరకు బదిలీలపై ఉన్న నిషేధం తొలగింపు



ఉద్యోగి పనిచేసిన నగరం, పట్టణం గ్రామంలో ఎక్కడ ఏ స్థాయిలో పనిచేసినా ఒకే యూనిట్‌గా పరిగణిస్తారు.ఒకే కార్యాలయం అనే నిర్వచనం ఐదేళ్ల నిబంధనకు వర్తించదు. ఉద్యోగుల బదిలీల్లో కంటి చూపు సమస్యలు ఉన్నవారికి తొలి ప్రాధాన్యం ఇస్తారు.మానసిక వైకల్యం ఉన్న పిల్లల్ని కలిగి ఉన్న ఉద్యోగులకు వారికి వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్న నగరం, పట్టణానికి బదిలీ కోరితే ప్రాధాన్యమిస్తారు.గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లకు పైగా పనిచేసిన వారికి, 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న వారికి బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు. ఉద్యోగితో పాటు , ఉద్యోగి జీవిత భాగస్వామి, వారిపై ఆధారపడిన పిల్లల్లో ఎవరికైనా క్యాన్సర్, ఓపెన్ హార్ట్ సర్జరీ, న్యూరోసర్జరీ, కిడ్నీ మార్పిడి వంటి దీర్ఘకాలిక వ్యాధులుంటే వైద్య సదుపాయాలున్న

మిగతా 3వ పేజీలో




## పూల మొక్కలు ,మజ్జిగ పంపిణీ



**పెదకాకాని మేజర్ న్యూస్ :** స్వర్గీయ మునగా కిరణ్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం 26వ, అధ్యానం సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా పెదకాకాని సదాశివ కాలనీలో పూల మొక్కలు, మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ కమిషనర్



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ఈ నెల 19వ తేది సోమవారం ఉదయం 9:30 నుండి 10:30 గంటల వరకు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్ (0863-2224202) కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అనంతరం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం కౌన్సిల్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కర్రతో దాడి.. వ్యక్తి మృతి

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలం పమిడిపాడులో ఫిరంగుల కోటేశ్వరరావు (40) ఆదివారం హత్యకు గురయ్యాడు. స్థానికుల కథనం మేరకు.. అదే గ్రామానికి చెందిన కోట్ల అంజి కర్రతో కొట్టడంతో కోటేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందాడు. ఎదురెదురు ఇళ్లలో నివసించే వీరిద్దరి మధ్య గొర్రెల విషయంలో గత కొంతకాలంగా వివాదం ఉంది. గొర్రెలను తమ ఇంటి ముందు ఉంచవద్దని కోటేశ్వరరావు పలుమార్లు అంజిని హెచ్చరించడంతో ఈ ఘటన జరిగింది.

## సత్రశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి



**రెంటచింతల మేజర్ న్యూస్ :** కృష్ణానది సత్రశాల ఆలయాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అందుకు దాతలు ముందుకు రావాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కోరారు శనివారం మండల పార్టీ నేతలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు 2028 ఆగస్టులో కృష్ణ పుష్కరాలు రాబోతున్నాయని అప్పటికల్లా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిపై ఉందన్నారు ప్రభుత్వపరంగా అందే గ్రాంట్ కు అదనంగా భక్తులు దాతల నుంచి స్పందన వస్తే బాగుంటుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు ఒక గ్రామ వ్యవహారాల్లో ఇతర గ్రామాల వారి జోక్యం వద్దని స్పష్టం చేశారు పార్టీ మండల అధ్యక్ష పదవి విషయంలో త్వరలో నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఆలయ చైర్మన్ పదవి విషయంపై చర్చించారు.

## ఘనంగా శ్రీ మహంకాళి అమ్మవారి 48వ పునః ప్రతిష్ట వార్షికోత్సవం





**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం నందు ఈనెల 17 నుండి 21 వరకు శ్రీ మహంకాళి అమ్మవారి ప్రతిష్ట వార్షికోత్సవం ఘనంగా జరుగుతున్నాయి పునప్రతిష్ట వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం రెండవ రోజున చండీ హెూమం నిర్వహించారు శ్రీ మహంకాళి అమ్మవారినీ ఆలయ పూజారులు శ్రీ సరస్వతి దేవిగా అలంకరణ. చేయడంతో భక్తులకి సరస్వతి దేవిగా దర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల య కార్య నిర్వహణ అధికారి.కే సునీల్ కుమార్, ట్రస్ట్ దేవ భక్తుని రంగ ప్రసాద్ ఆలయ పూజారులు. భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జులై 23, 24 తేదీల్లో భవన నిర్మాణ కార్మిక సంఘం మహా సభలు



**గుంటూరు మేజర్ న్యూస్ :** భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర మహాసభలు గుంటూరులో జులై 23, 24 తేదీల్లో నిర్వహించనునట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వి.నరసింహా రావు తెలియజేశారు. ఈరోజు పాత గుంటూరులోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు టిడిపి మేనిఫెస్టో లో భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని, సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఇచ్చిన హామీ ఇంతవరకు నెరవేర్చలేదని అన్నారు. ఇప్పటికైనా సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డును పునరుద్ధరించకపోవడం వల్ల ప్రమాదాలు జరిగి కార్మికులు చనిపోతున్న ఆదుకునే దిక్కు లేక కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని కోరుతూ దశలవారి ఆందోళనలకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలియజేశారు. ప్రభుత్వం ఇదే పద్ధతిలో వ్యవహరిస్తే ప్రత్యక్ష కార్యాచరణకు దిగాల్సి వస్తుందని హెచ్చరిం చారూ. గుంటూరులో జరుగుతున్న రాష్ట్ర మహాసభకు మేస్త్రిలు, బిల్డర్స్, కాంట్రాక్టర్స్ అమౌంట్ తో సహాయ సహకారాలు అందించాలని కోరారు. యూనియన్ జిల్లా కార్యదర్శి దండాలక్ష్మీనారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణాలకు ఆటంకంగా ఉన్న, లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ ఉద్యోగ భద్రతకు ప్రమాదకరంగా ఉన్న జీవో నెంబర్ 20ని రద్దు చేయాలన్నారు. బి.సత్యనారా యణ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు, నాయకులు కె.శ్రీనివాస రావు బి.ముత్యాలు, నాయకులు పి.దీవెనరావు, బాబురావు, డి.కోటేశ్వరరావు, ఖాసీం వలి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# 21 నుంచి శ్రీ వీరాంజనేయ స్వామి జయంతి మహోత్సవాలు

### కరపత్రాలు ఆవిష్కరించిన ఆలయ కమిటీ సభ్యులు



**గుంటూరు మేజర్ న్యూస్ :** ఈ నెల 21 నుంచి శ్రీనివాసరావు తోటలో వేంచేసియున్న శ్రీవీరాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి మహెూత్సవాలు ప్రారంభం కానున్నాయని ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు ఆదివారం దేవస్థానంలో ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవాలకు సంభందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 21 న అంకురార్పణ, 22 స్వామి వారి కళ్యాణం, 23 హెూమం , 24 న పురవీధుల్లో స్వామి వారి రథోత్సవం , 25 సింధూర పూజ , 26 న పదివేల మందికి అన్న సంతర్పణ జరుగుతుందని తెలిపారు. ఆలయ పూజారి కోగంటి పవన్ కుమార్ ఆధ్వర్యంలో పూజాది హెూమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఆరు రోజుల పాటు అత్యంత వైభోపేతంగా భక్తి శ్రద్దలతో జరిగే ఈ మహెూత్స వాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనవలసి నదిగా వారు కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు పుప్పాల నాగయ్య సభ్యులు బలరామస్వామి, కోటేశ్వరరావు, కేశవదాసు, ఆంజనేయులు, శివ నాగేశ్వరావు, శివ, శానం కనకలక్ష్మి, శంకర్, కోనేటి రాయల్, నరసింహారావు, సుబ్బారావు, ఆళ్ళ హరి తదితరులు పాల్గొన్నారు.

# వక్స్ బోర్డు సవరణ చట్టం 2025కు భిన్నంగా ఆంధ్రప్రదేశ్ వక్ బోర్డు యథేచ్ఛగా నిర్ణయాలు



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** సర్వోత్త న్యాయస్థాన పరిశీలనలో ఉన్న వక్ సవరణ చట్టం 2025 కి సంబందించి అన్ని రాష్ట్రాల వర్ఫ్ బోర్డులు అధికారాలను స్తంభింపజేసి తగు అదే శాలు వచ్చువరకు నిరీక్షణ చేస్తూ ఉండగా మైన ఆంద్ర రాష్ట్ర ఎక్ బోర్డు మాత్రం అందరికంటే భిన్నంగా రాష్ట్ర బోర్డు మీటింగు తల పెట్టకుండానే బోర్డు సమ్యులు వీడియో కాన్ఫరెన్స్ ల ద్వారా బోర్డు తీర్మానాలను తీసుకొని ఆమోదింప చేసుకొని యదేచ్చ నిర్ణయాలను తీసుకుంటున్న విషయం గమనార్హం. అందులో భాగంగా గుంటూరు జిల్లా స్థానిక నగరంపాలెం కాలే మస్తాన్ షావలి దర్గా విషయంలో సర్వోన్నత న్యాయస్థానం పరిశీలనలో ఉన్న వక్స్ సవరణ చట్టం 2025 ప్రకారం తప్పుడు సమాచారాలతో చట్ట విరుద్ధంగా ఏకపక్ష నిర్ణయాలు రాష్ట్ర వక్స్ బోర్డు నమ్యుల ఆమోదంతో తీసుకున్నటుగా ఆదేశాలు జారీ చేస్తున్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల ఎక్స్ బోర్డులు సర్వోన్నత న్యాయస్థానం తీర్పు వచ్చేటంత వరకు మారటోరియం అనగా యదాతది స్థితి పాటిస్తున్నారు మన రాష్ట్ర ఒక బోర్డు మాత్రం అందరికంకు బిన్నంగా ముందుకు వెళ్లడాన్ని ప్రముఖ విద్యావేత్త న్యాయ నిపుణులు, ముస్లిం పర్సనల్ లా బోర్డ్ సభ్యులు మొహమ్మద్ అసద్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు పత్రికా ప్రకటనలో తెలిపారు. వక్స్ చట్టం 1995 అర్హతలు లేని ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈవో) ను చట్ట విరుద్ధంగా నియమించుకొని రాష్ట్రంలోని ఆస్థులకు ముప్పు వాటిల్లే విధంగా కార్యాచరణను ముందుకు తీసుకొని వెళ్లడం శక్తీయంగా ఆంధ్ర రాష్ట్ర ముస్లిం మైనారిటీలు అప్రమతంగా ఉండి చైతన్యంగా వ్యవహరించవలసిన అవసరం ఆసన్నమైందని అసద్ అభిప్రాయపడ్డారు.విచారణల పేరిట వక్స్ చట్టం సెక్షన్ 70 ప్రకారం ఇటువంటి సాంకేతిక పరమైన పిర్యాదులు అందనప్పటికీ సామాన్య ఫిర్యాచులను విచారణ లేకుండానే స్వీకరించి విచారణ అధికారులను సెక్షన్ 71 ప్రకారంగా ఆయా సంస్థల వెళ్లకుండానే టబుల్ రిపోర్టులు చర్యలకు పాల్పడటం, నిర్బంధనలు కొనసాగించడం విదూరంగా ఉందని ఆరోపించారు.మన ప్రక్కనగల తెలుగు రాష్ట్రం తెలంగాణలో చైర్మను,సభ్యులు బోర్డు మీటింగ్లు నిర్వహించుటకు ముఖ్య కార్యనిర్వహణ అధికారిని కోరినప్పుడు అట్టి అధికారి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ విభాగాన్ని ఆశ్రయించి బోర్డు సమావేశానికి అనుమతి కోరగా అట్టి అదికారులు సర్వోన్నత న్యాయస్థానంలో పెండింగ్ ఉన్న దట్యూపి రెట్ వీటిషన్ 269/2025 ను అనుసరించింది 14052025 న రాష్ట్ర బోర్డులు ఎటువంటి బోర్డు సమావేశాలు నిర్వహించకూడదు అని ఆదేశాలు జారీ ఆంధ్రప్రదేశ్ లో మాత్రం రాష్ట్ర వక్స్ బోర్డు మాత్రం సర్వోన్నత న్యాయస్థానాన్ని గౌరివించకుండ హద్దు మీరుతున్న విషయాన్ని ప్రజలు గమనించాలని అనద్ కోరారు. ఆంధ్ర రాష్ట్ర ఎక్స్ బోర్డు రక్షకులే భక్షకులుగా మారుతున్న వేళ కూటమి ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహిస్తూ చోద్యం చూస్తుంది అని ఆరోపించారు. త్వరలో ఇటువంటి చట్ట వ్యతిరేక నిర్ణయాలకు, రాజ్యాంగ విరుద్ధ వ్యవహారాలను గమనించినందున ఫ్రైమ్ పేసి ఆధారాలతో గౌరవ ఉన్నత న్యాయస్థానం అంద: ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం దఖలు పరిచి తగువిధంగా న్యాయం కోసం పోరాటం జదువుతామని తెలిపారు. రాష్ట్ర వక్ ఆస్తుల పరిరక్షణ విషయంలో రాష్ట్ర వక్ బోర్డు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎండ కట్టే విదంగా ప్రజలను చైతన్యపరిచి ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రస్తుతం మస్తాన్ దర్గా విషయంలో ఈవోను నియమించి స్వాధీన పరుచుకొని వారి ఆధ్వర్యంలో దర్గా నిర్వాహన జరుపుతున్నట్లు తప్పుడు ఆపీడావట్లు సైతం దాపు ఉన్నత న్యాయస్థానంలో చజలు ఎగుస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి పంచనామలు నిర్వహించకుండానే రెవెన్యూ సమక్షంలో పంచనామాలు నిర్వహించినట్లు తప్పుడు రివార్డులు సృష్టించడం వారికి చెల్లింది అని తెలిపారు. రాష్ట్ర వక్సీ బోర్డు వక్స్ చట్టాన్ని తూట్లు పొడుస్తూ రాష్ట్ర ఆదాయాన్ని పెంచకుండా స్వలాభాల కోసం పనిచేస్తున్న తీరును మైనారిటీలు దూయబడుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో కాలే మస్తాన్ దర్గా ధర్మకర్త రావి రామ్మోహన్రావు,విజయవాడ ముస్లిం మైనారిటీ వ్యాపారి సంఘం సభ్యులు మొహమద్ ఉఖి బెగ్,సామాజిక కార్యకర్త మొహమ్మద్ సహద్, ఆంధ్రప్రదేశ్ బిసి నెల్ఫేర్ మైనారిటీ నాయకులు ఆసిస్ వాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే కూటమి ప్రభుత్వ ధ్యేయం





- గ్రామీణులకు కార్పొరేట్ స్థాయి వైద్యం
- ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్

కొల్లిపర (తెనాలి), మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లోని పేదల ఆరోగ్యాన్ని మెరుగుపరచే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లలేని వారు, డబ్బులు ఖర్చు పెట్టి వైద్యం చేయించుకోలేనివారు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి సూచించారు. శిబిరంలో కార్పొరేట్ స్థాయిలో లభించే వైద్య పరీక్షలు, సాధారణ శస్త్ర చికిత్సలు, స్త్రీల ఆరోగ్యం, పిల్లల వైద్యం, చెవి-ముక్కు-గొంతు, కంటి, దంత, గుండె సంబంధిత విభాగాలలో పరీక్షలు ఉచితంగా నిర్వహించి, మందులు కూడా ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. ఉచిత వైద్య శిబిరంలో 20 మంది నిపుణులైన వైద్యులు, 50 మంది వైద్య సిబ్బంది సేవలందించారని మంత్రి వివరించారు. ఎక్స్‌రే, స్కానింగ్ మిషన్లు, సాంకేతిక సిబ్బంది కూడా అందుబాటులో ఉన్నారు. రాబోయే రోజుల్లో బ్లడ్ బ్యాంక్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.



**డాక్టర్‌గా మారిన మంత్రి.. ప్రజలతో మమేకమైన నాదెండ్ల మనోహర్**

తెనాలి నియోజకవర్గంలోని కొల్లిపర కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం మానవతా స్ఫూర్తితో కూడిన ప్రత్యేక దృశ్యానికి వేదికైంది. రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఉదయం 10 గంటల నుంచి ఆసుపత్రిలోనే గడిపారు. రాజకీయ అధికారిక కార్యక్రమంలో ఎంతో బిజీగా ఉండే మంత్రి, ఒక సాధారణ పౌరుడిలా వైద్య శిబిరంలో సేవలందించారు. ఆసుపత్రికి వచ్చిన ఓపీ రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం తగిన విభాగ వైద్యుల వద్దకు వారికి స్వయంగా మార్గనిర్దేశం చేశారు. వైద్య పరీక్షలు, చికిత్సల ప్రగతిని స్వయంగా పర్యవేక్షించిన ఆయన, పరీక్షలు పూర్తయ్యాక అవసరమైన మందులు అందించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల అసోసియేషన్ వార్షికోత్సవం



తెనాలి - మేజర్ న్యూస్ : పట్టణంలోని తాలూకా బ్రాంచ్ స్కూల్ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ వార్షికోత్సవం ఆదివారం నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు గద్దె శంకర్, పాండురంగారావుల ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ వార్షికోత్సవానికి జీఎస్టీ రాష్ట్ర కమిషనర్ పి ఆనంద్ కుమార్ ముఖ్యాతిథిగా పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు బాల్య మిత్రగా ఏర్పడి ప్రతి ఏటా విద్యార్థులకు ప్రొస్సహక బహుమతులు అందించడం, ఆర్థికంగా వెనుకబడ్డ విద్యార్థులకు సహాయం అందించడంతో పాటు అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి నెల సమావేశం నిర్వహిస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మిత్ర బృందాన్ని జీఎస్టీ కమిషనర్ ఆనంద్ కుమార్ అభినందించారు. ఈ సేవా కార్యక్రమానికి మిత్రులతో పాటు తన వంతు సహాయసహకారాలు అందించడం గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అనంతరం జీఎస్టీ కమిషనర్ ఆనంద్ కుమార్ ను మిత్ర బృందం ఘనంగా సత్కరించారు. సమావేశంలో అన్నవు సురేష్, దేసు లోకేశ్వరరావు, శరత్, అంగిరేకుల ప్రసాద్, మల్లెల సత్యనారాయణ, భాస్కర్, కలాం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





పిడుగురాళ్ళ,మేజర్ న్యూస్: పట్టణంలో 26 ఏళ్ల క్రితం మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ పాఠశాల వాతావరణంలో ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న సుమారుగా 250 విద్యార్థి,విద్యార్థినీలు, సమావేశం అయ్యారు, ప్రస్తుతం కొంతమంది పట్టణ పరిసర ప్రాంతాలలో, మరి కొంతమంది వృత్తిరీత్యా ఎక్కడెక్కడో స్థిరపడ్డారు. ఇప్పుడు మళ్లీ చదువులమ్మ ఒడి చేరి అలనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈ ఆత్మీయరోజంతా కలిసి సందడి చేశారు. అనంతరం పిడుగురాళ్ల పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి హై స్కూల్ 1998-1999 లో పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థులు గుంటూరు రోడ్ లో గల వల్లెల గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అందరూ కలిసి భోజనాలు చేసి ఉత్సాహంగా గడిపారు. ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకున్నారు. తమకు విద్య నేర్పిన గురువులు, పాశం కృష్ణారెడ్డి మాస్టారు, పార్వతమ్మ టీచర్,కుటుంబరెడ్డి మాస్టారు, అంజిరెడ్డి మాస్టారు, రామచంద్రారావు మాస్టారు, శ్రీహరి మాస్టారు, ఏడుకొండలు మాస్టారు, శోభచందు మాస్టారు, నాగుల్ మీరా మాస్టారు, బండి గోపాలకృష్ణ మాస్టారు, గురువులను ఘనంగా సత్కరించారు. విందు భోజనాలు, ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ఎంతో కష్టపడి పనిచేసినటువంటి కోర్ కమిటీ సభ్యులను గురువులు, తోటి విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు...

## ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్..!

(మొదటి పేజీ తరువాయి)

చోటుకు బదిలీకి ప్రాధాన్యం ఇస్తారు. కారుణ్య నియామకం కింద నియమితులైన వితంతు మహిళా ఉద్యోగులకు బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు.

**పదోన్నతిపై బదిలీ తప్పనిసరి**

పదోన్నతి పొందాల్సిన ఉద్యోగులు తప్పనిసరిగా ప్రస్తుత స్థానం నుంచి బదిలీ అవుతారు.బదిలీ కావాల్సిన స్థానంలో పదోన్నతికి సంబంధించిన పోస్టు లేకపోతే మాత్రమే ప్రస్తుత స్థానంలో కొనసాగుతారు.దృష్టి సమస్యలు ఉన్న ఉద్యోగులను బదిలీ నుంచి మినహాయిస్తారు.ఉద్యోగి స్వయంగా బదిలీ కోరితే, సాధ్యమైనంత వరకు వారు ఎంపిక చేసుకున్నచోట ఖాళీ ఉంటే అవ కాశం కల్పించవచ్చు. దంపతులిద్దరూ ప్రభుత్వ ఉద్యోగు లైతే, వారిని ఒకేచోట లేదా దగ్గరగా ఉండే చోట్ల నియమించేలా బదిలీ చేయాలి.

**ఏజెన్సీలకు ప్రాధాన్యత..**

నోటిఫైడ్ ఏజెన్సీ ప్రాంతాల్లోని ఖాళీలను మార్గదర్శకాలు జారీచేసిన ప్రభుత్వం, ఏజెన్సీ ప్రాంతాల్లోని ఖాళీల భర్తీ చేయడానికి ప్రాధాన్యం ఇవ్వాలని మార్గ దర్శకాల్లో సూచించింది. ఐటీడీఏల్లో ఉద్యోగుల బదిలీలు పూర్తైన తర్వాత నాన్-ఐటీడీఏ పోస్టులు నింపాలి. ఐటీడీఏ ప్రాంతాలతోపాటు మారుమూల, వెనకబడిన ప్రాంతాల్లోని ఎక్కువ ఖాళీలున్న ప్రాంతాలకు బదిలీల్లో ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. ఐటీడీఏ ప్రాంతాల్లోని లోకల్, జోనల్ క్యాడ ర్లలో పనిచేసే ఉద్యోగుల్లో రెండేళ్లకు పైగా పనిచేసిన వారిని ఎంపిక చేసుకున్న స్టేషన్ కు బదిలీ చేయొచ్చు. ఏజెన్సీ ప్రాంతాల్లో 50 ఏళ్లలోపు వారినే నియమించాల్సి ఉంటుంది. ఐటీడీఏ ప్రాంతాల్లో ఇప్పటి వరకు పనిచేయని వారిని, మైదాన ప్రాంతాల్లో వాళ్ళు పని చేసిన కాలాన్ని అవరోహణ క్రమంలో పరిగణలోకి తీసుకుని ఏజెన్సీ ప్రాంతాలకు బదిలీ చేయాలి. ఐటీడీఏ ప్రాంతం నుంచి బదిలీ అయిన వారి స్థానంలో... బదిలీపై వచ్చే అధికారి రిపోర్ట్ చేసిన తర్వాతే వారిని రిలీవ్ చేస్తారు. నాన్ ఐటీడీఏ ప్రాంతం నుంచి ఐటీడీఏ ప్రాంతంలో పోస్టింగ్ పొందిన ఉద్యోగులు గడువులోపు రిపోర్ట్ చేయాలి. అలా చేయకపోతే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారు.

**ఉద్యోగ సంఘాల నేతలకు అవకాశం**

గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలకు సంబంధించిన రాష్ట్ర, జిల్లా, డివిజన్/మండల స్థాయి నేతలకు మూడు టర్మ్‌లకు మినహాయింపు ఉంటుంది. ఆఫీస్ బేరర్లకు మూడు విడతలు పూర్తయ్యే వరకు లేదా ఒకే స్టేషన్లో 9 ఏళ్లు పూర్తయ్యే వరకు కానీ బదిలీ చేయకూడదు. తాలూకా, జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ఆఫీస్ బేరర్ల జాబితా సంబంధిత కలెక్టర్ ద్వారా హెచ్ఓడీలకు పంపాల్సి ఉంటుంది. రాష్ట్ర సంఘం జాబితాను జీఏడీ ద్వారా మాత్రమే రాష్ట్రస్థాయి హెచ్ఓడీలకు పంపాల్సి ఉంటుంది. ప్రతి శాఖలో బదిలీల కోసం అంతర్గత కమిటీలను ఏర్పాటు చేసి, అభ్యర్థనలు పరిశీలించి ఉన్నతాధికారికి తగిన సిఫార్సులు చేయాలి. బదిలీ ప్రక్రియకు ఆయా విభాగాధిపతులే పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుంది. బదిలీ ప్రక్రియ పారదర్శకంగా, నిర్దేశిత కాలపరిమితిలోగా వివాదాలు, ఫిర్యాదులకు తావు లేకుండా చేయాల్సిన బాధ్యత విభాగాధిపతులపై ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలు ఉల్లంఘిస్తే వాటిని తీవ్రంగా పరిగణిస్తారు.

## వెనిగండ్ల మాజీ కరణం కన్నుమూత



పెదకాకాని, మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని వెనిగండ్ల గ్రామ మాజీ కరణం కొండా వెంకట రంగారావు ఆదివారం కన్నుమూశారు. వెంకట రంగారావు గతంలో వెనిగండ్ల గ్రామ కరణంగా చాలా కాలం పనిచేశారు. అప్పటి ప్రభుత్వం మునసబు, కరణంల వ్యవస్థను రద్దు చేసి,మండల వ్యవస్థను ఏర్పాటుచేసిన తరువాత గ్రామ విఆర్ఓ గా మండలంలోని పలు గ్రామాలలో పనిచేశారు.వెంకట రంగారావు మృతి పట్ల పలువురు నాయకులు, ఉద్యోగులు సంతాపం తెలియ జేశారు. సోమవారం ఉదయం అంత్యక్రియలు జరుగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## కేంద్రియ విద్యాలయ విద్యార్థికి సన్మానం..



సత్తెనపల్లి మేజర్ న్యూస్ : కేంద్రీయ విద్యాలయంలో 10వ తరగతి పరీక్ష ఫలితా ల్లో అత్యధిక మార్కులు 486/500 సాధించిన జొన్నలగడ్డ యశ్వంత్‌ని ఎం ఈ ఎఫ్ ఆధ్వర్యంలో సన్మానించి అభినందనలు తెలిపారు. ఆదివారం గార్లపాడు గ్రామములో జరిగిన ఈ కార్యక్రమం లో సోషల్ వెల్ఫేర్ అధికారి పాలెపోగు సుమని, ఎం ఈ ఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు గరికపాటి హిట్లర్, జాయింట్ సెక్రటరీ విజయ్ వర్ధన్, ఉపాధ్యాయులు రామకోటయ్య, సురేష్, ఎస్ బి ఐ మేనేజర్ మణిదాస్, హెడ్ క్యాషియర్ జాన్సన్, ప్రేమ్ కుమార్, చిలుక రమణయ్య గార్లపాడు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ చట్టంపై అవగాహన అవసరం : ఎం.దారు నాయక్



**మాచర్ల ప్రతినిధి / విజయపురిసౌత్ న్యూస్ :** ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి చట్టంపై విద్యార్థి దశ నుంచే అవగాహన పెంచుకోవాలని రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారు నాయక్ అన్నారు. మాచర్ల మండలం విజయపురిసౌత్ లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దారునాయక్ పాల్గొని మాట్లాడారు.ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.డా.బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.ఎస్సి,ఎస్టీలు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగలన్నారు.చదువుతోనే పేదరికాన్ని పారద్రోలాచన్నారు.ఎస్సి,ఎస్టీల అభ్యున్నతి కి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవాసంఘం పల్నాడు జిల్లా వైస్ ప్రెసిడెంట్ బాణావత్ వెంకటేష్ నాయక్, మహబూబ్ నగర్ ఎస్సి ఎస్టీ కోర్టు పీపీ రాజేశ్వరావు,హైకోర్టు అడ్వకేట్ కృష్ణా రెడ్డి, ఏఎస్ఐ రామకృష్ణ రెడ్డి,ప్రిన్సిపాల్ శామ్యూల్ జోబ్, మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు వజ్రం నాయక్, మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, మాచర్ల మండల టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుందలా నాయక్, లాయర్ చందన్ సింగ్ నాయక్, స్వామి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు ఎస్పీ బాధ్యతలు తాత్కాలికంగా తుషార్ డూడీకి అప్పగింత



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా పోలీస్ వ్యవస్థలో తాత్కాలిక మార్పులు చోటు చేసుకున్నాయి. ఎస్పీ సతీశ్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి తమిళనాడులోని స్వగ్రామానికి వెళ్లారు. వారంరోజుల విశ్రాంతికి వెళ్లిన ఆయన తిరిగి 25న గుంటూరుకు చేరనున్నారు. దీంతో ఇంటర్మీడియట్‌గా బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడీకి గుంటూరు జిల్లా బాధ్యతలు అప్పగించారు.

## వినుకొండలో రైల్వే స్టేషన్, బస్టాండ్‌లో పోలీసుల తనిఖీలు




**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణంలోని రైల్వే స్టేషన్ మరియు బస్టాండ్‌లలో ఆదివారం సాయంత్రం పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. పట్టణ సీఐ శోభన్ బాబు ఆధ్వర్యంలో సిబ్బంది, బాంబ్ డిస్పోజల్ టీమ్ మరియు డాగ్ స్క్వాడ్‌తో కలిసి ఈ తనిఖీ చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పోలీసులు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. రైల్వే స్టేషన్ మరియు బస్టాండ్‌లోని ప్రయాణికుల లగేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు ఏమైనా ఉన్నాయా అని డాగ్ స్క్వాడ్‌తో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ శోభన్ బాబు మాట్లాడుతూ, ప్రజల భద్రత దృష్ట్యా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ తనిఖీలు నిర్వహించామని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా ఇలాంటి తనిఖీలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రయాణికులు మరియు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీలలో పోలీసులు ఎటువంటి అవాంఛనీయ వస్తువులు లేదా వ్యక్తులను గుర్తించలేదని వారు తెలిపారు.

# మంగళగిరిలో అంగరంగ వైభవంగా మినీ మహానాడు





**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో మంగళగిరి నియోజకవర్గ టీడీపీ మహానాడును ఆదివారం పెద్ద ఎత్తున నిర్వహించారు. నాయకులు జ్యోతి ప్రజ్వలన చేసి టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మంగళగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా చేయడం, అవినీతి రహిత నియోజకవర్గంగా మంగళగిరిని తీర్చిదిద్దడం, నియోజకవర్గంలోని పార్టీ శ్రేణుల మృతికి సంతాప తీర్మాణాలను ప్రవేశ పెట్టి ఆమోదించారు. తీర్మాణాలను జిల్లాస్థాయి మహానాడుకు పంపిస్తామన్నారు. అ సందర్భంగా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ తెదేపా పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పుట్టిందన్నారు. ప్రజల సంక్షేమం ఓ వైపు..రాష్ట్ర అభివృద్ధి మరోవైపుతో తనదైన ముద్ర వేసుకుంటుందన్నారు. రాష్ట్రంలో పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తున్నారని అలాగే నియోజకవర్గంలోనూ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ 82లో పార్టీ పెట్టి రాజకీయ విప్లవం, సామాజిక విప్లవం తెచ్చారన్నారు.

### మూడు తీర్మానాల ఆమోదం

పెత్తందార్లు, సంపన్నులు రాజకీయాల్లో ఏలుబడి సాగిస్తున్న రోజుల్లో ఎన్టీఆర్ అతి సామాన్యులకు టిక్కెట్లు ఇచ్చి శాసనసభకు పంపారన్నారు. గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ టీడీపీ పెట్టి పెనుమార్పు తెచ్చారన్నారు. కూడు, గూడు, నీడ నినాదంతో పేదలను ఆదుకున్నారన్నారు. నియోజకవర్గ మహానాడులో కార్పొరేషన్ డైరెక్టర్లు, టీడీపీ రాష్ట్ర, జిల్లా నేతలు, నియోజకవర్గ నాయకులు, అన్ని మండలాల టీడీపీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.





# రేపు వినుకొండ తెదేపా మహానాడు : చీఫ్ విప్ జీవీ

**వినుకొండ మేజర్ న్యూస్ :** కడపలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో జరగబోతున్న తెలుగుదేశం మహానాడుకి సన్నాహకంగా సోమవారం వినుకొండలో నియోజకవర్గస్థాయి మహానాడు నిర్వహించనున్నట్లు తెలిపారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. వినుకొండ తిమ్మాయపాలెం రోడ్డులోని వై కన్వెన్షన్ హాలులో ఉదయం 9.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. సోమవారం జరగబోయే కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, శ్రేణులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ అభివృద్ధి కోసం అందరి అభిప్రాయాలు, సలహాలు, సూచనలు స్వీకరిస్తామని, వాటిని నివేదికగా రూపొందించి ఈ నెల 21వ తేదీలోగా పార్టీ కేంద్ర కార్యాలయానికి సమర్పిస్తామని తెలిపారు. ఆదివారం ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో జరగబోతున్న కడప మహానాడు కార్యక్రమానికి అందరినీ సన్నద్ధం చేసే లక్ష్యంతో ఈ మహానాడు పెడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత నిర్వహిస్తున్న ఈ మహానాడును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలు, జూన్ నుంచి అమలు చేయబోతున్న పథకాలు, రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, సామాన్యులు, అన్ని వర్గాల ప్రజల సమస్యలపై చర్చించి తీర్మానాలను రూపొందిస్తామన్నారు. నియోజకవర్గస్థాయి మహానాడు కార్యక్రమాన్ని తెదేపా కార్యకర్తలు జయప్రదం చేయాలని జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు.



# మహిళలకు ఉచిత ప్రయాణం పథకం అమలును స్వాగతిస్తున్నాం

**గుంటూరు జిల్లా పరిషత్, మేజర్ న్యూస్ :** ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవ కానుకగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని కల్పిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను వరుస క్రమంలో అమలు చేస్తుందని చెప్పారు. ఇప్పటికే నాలుగు వేల పెన్షన్ను, ఉచిత గ్యాస్ పథకాన్ని, అన్న క్యాంటీన్లను అమలు చేస్తూ ఉచిత బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంది అన్నారు. అదేవిధంగా రైతులకు



20000 ఆర్థిక సహాయం, స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి 15000 ఇవ్వడానికి జూన్ నెలలో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అదే విధంగా ఇప్పటికే ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు రాష్ట్రంలో

### డాక్టర్ కత్తెర సురేష్ కుమార్

అంతేకాక ప్రాజెక్టుల నిర్వహణ మరమ్మత్తులకు మరో 34 4కోట్లు ప్రభుత్వం కేటాయించడం హర్ష ణియం అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తుంటే చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అసందర్భ ప్రేలాపనలకు పాలపడుతున్నారని సురేష్ కుమార్ విమర్శించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలు ఆనందంగా ఉన్నారని తెలిపారు. ఏ నమ్మకంతో అయితే ప్రజలు గెలిపించారో ఆ నమ్మకాన్ని కూటమీ ప్రభుత్వం నిలబెట్టుకుం టున్నట్లు చెప్పారు. వైసిపి నాయకులు ఇప్పటికైనా కళ్ళు తెరచి చూడాలని హితవు పలికారు.

# స్పెషల్ గ్రేడ్ పంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీఓలు

- ఆదాయం, జనాభా ఆధారంగా పంచాయతీల పునర్వర్గీకరణ
- 10 వేల జనాభా లేదా కోటి ఆదాయం ఉన్నవాటిని స్పెషల్‌గ్రేడ్‌గా గుర్తింపు
- రాష్ట్రంలో మొత్తం 300 వరకు ఉంటాయని అధికారుల లెక్కలు
- ప్రతిపాదనలు సిద్ధం చేసిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ




**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

పది వేల పైబడి జనాభా లేదా ఏడాదికి రూ.కోటికి పైబడి వార్షికాదాయం ఉండే గ్రామ పంచాయతీలను స్పెషల్ గ్రేడ్ పంచాయతీలుగా గుర్తించి, వాటికి డిప్యూటీ ఎంపీడీవోలను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలని సర్కారు నిర్ణయించింది. ఒక్కో మండలం పరిధిలో ఉండే అన్ని గ్రామ పంచాయతీల కార్యకలాపాలను పర్యవేక్షించే మండల స్థాయి అధికారి ఈవోపీఆర్ అండ్ ఆర్డీలను ప్రభుత్వం ఇటీవలే డిప్యూటీ ఎంపీడీవోలుగా గుర్తించి ఉత్తర్వులు జారీ చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో గ్రామ పంచాయతీలను వాటి వార్షికాదాయం, జనాభా ఆధారంగా పునర్వర్గీకరించేందుకు ఈ ఏడాది జనవరిలో అధికారుల కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కమిటీ పది వేలపైబడి జనాభా ఉండే గ్రామ పంచాయతీలు, లేదంటే ఏడాదికి రూ.కోటికి పైబడి వార్షికాదాయం ఉండే పంచాయతీలను స్పెషల్ గ్రేడ్ పంచాయతీలుగా గుర్తించాలని, గిరిజన ప్రాంతాల్లో ఐదు వేల పైబడి జనాభా ఉండే పంచాయతీని స్పెషల్ గ్రేడ్‌గా గుర్తించాలని ప్రతిపాదించింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 13,326 గ్రామ పంచాయతీలు ఉండగా, అందులో దాదాపు 300 గ్రామ పంచాయతీలను స్పెషల్ గ్రేడ్ పంచాయతీలకు అర్హమైనవిగా గుర్తించింది. వీటిల్లో ప్రస్తుత పంచాయతీ కార్యదర్శుల స్థానంలో డిప్యూటీ ఎంపీడీవోలను నియమించాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది.

**మూడు గ్రేడుల్లో విలీనం..**

గ్రామ పంచాయతీల పునర్వర్గీకరణకు ప్రభుత్వం నియమించిన అధికారుల కమిటీ స్పెషల్ గ్రేడ్ పంచాయతీలను మినహాయించి మిగిలిన గ్రామ పంచాయతీల మొత్తాన్ని గ్రేడ్-1, 2, 3 పంచాయతీలుగా వర్గీకరిస్తూ ప్రతిపాదించింది. ప్రస్తుతం ఉన్న గ్రామ పంచాయతీ కార్యదర్శులను గతంలో ఐదు గ్రేడ్‌లుగా వర్గీకరించారు. ఇప్పుడు తాజా మార్పులకు వీలుగా వీరిని గ్రేడ్ -1, గ్రేడ్ -2, గ్రేడ్ -3 పంచాయతీ కార్యదర్శులుగా వర్గీకరించి విలీనం చేసేందుకు పంచాయతీరాజ్ శాఖ ్యకమిషనర్ కార్యాలయ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి అన్ని జిల్లాల నుంచి తగిన ప్రతిపాదనలు పంపాలంటూ కలెక్టర్లకు ఇప్పటికే పంచాయతీరాజ్ శాఖ సూచించింది.

# దేశ భక్తి ఉట్టిపడేలా మంగళగిరిలో తిరంగా యాత్ర



- కుల మతాలకు అతీతంగా స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొన్న ప్రజలు, మాజీ సైనికులు
- శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుండి గాంధీ చౌక్ వరకు సాగిన ర్యాలీ

**మంగళగిరి మేజర్ న్యూస్ :** ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసిన సైనిక దళాలకు సంఘీభావంగా ఆదివారం సాయంత్రం మంగళగిరి పట్టణంలో ఘనంగా తిరంగా యాత్ర నిర్వహించారు. టీడీపీ, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుండి మెయిన్ బజార్, పాత కూరగాయల మార్కెట్, గాంధీ చౌక్ వరకు జాతీయ పాతాకాలతో తిరంగా ర్యాలీ సాగగా 'భారత్ మాతా కీ జై' అంటూ నినాదాలు చేశారు. యుద్ధంలో వీర మరణం పొందిన సైనికులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ పాకిస్థాన్ ఉగ్రవాదులకు ఆపరేషన్ సింధూర్ ద్వారా గుణపాఠం చెప్పిన భరతమాత ముద్దు బిడ్డలు, వీర సైనికుల విజయకేతనానికి సంఘీభావం తెలుపుతూ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. త్రిదళాధి పతులకు దేశ ప్రజలు రుణపడి ఉన్నారన్నారు. భారత్ జోలికి వస్తే ఏం జరుగుతుందో ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచానికి తెలిసిందన్నారు. సైన్యానికి ఎలాంటి నష్టం జరగకుండా అత్యంత చాకచక్యంతో పాక్‌ని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశారన్నారు. ఈ ఘనత నిస్సందేహంగా సైనికులదే అని కొనియాడారు. దేశ శౌర్య పరాక్రమాలను చాటిన సైనికులు, త్రివిధ దళాలకు సంఘీభావంగా నిర్వహించిన తిరంగా ర్యాలీకి ప్రజల నుంచి అపూర్వ మద్దతు లభించిందన్నారు. జవాన్లకు మద్దతుగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, నందం అబద్ధయ్య, పోతినేని శ్రీనివాసరావు, బిజెపి, టిడిపి, జనసేన పార్టీలకు చెందిన నాయకులతో విద్యార్థులు, యువత, వ్యాపారులు, మాజీ సైనికులు, ప్రజాప్రతినిధులు, మాజీ సైనికులు పాల్గొన్నారు.



## దావుపల్లిలో పర్యటించిన ఎమ్మెల్యే జూలకంటి..!



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దావుపల్లి గ్రామంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం పర్యటించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన హార్టికల్చర్ అధికారి శ్రావణ్ కుమార్ ను పరామర్శించారు. శ్రావణ్ కుమార్ తో పాటు గామపడ్డ శ్రీనునాయక్ ను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా కొద్దిరోజుల క్రితం వినుకొండ నియోజకవర్గం, శివాపురం వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దంపతులు జొన్నగిరి రామాంజి, అంకమ్మల కుటుంబాన్ని పరామర్శించి, వారికి ధైర్యం కష్టకాలంలో పార్టీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. తదుపరి రామాంజి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేశారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యే వెంట వెల్దుర్తి మండల నాయకులు కుర్రి శివారెడ్డి, కళ్ళం రామాంజిరెడ్డి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పిడుగురాళ్ల పట్టణంలో తిరంగా ర్యాలీ



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా భారత త్రివిధ దళాలకు సంఘీభావంగా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణంలో శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు మెంబర్ జంగా కృష్ణమూర్తి, యువనేత యరపతినేని నిఖిల్, కూటమి నాయకులు భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా నుండి జాతీయ జెండాతో భారీ ర్యాలీగా ఐలాండ్ సెంటర్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, టీటీడీ బోర్డు మెంబర్ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన కాశ్మీర్ దాడులలో పహల్గాం మృతులకు, వీర మరణం పొందిన సైనికులకు నివాళులు అర్పించారు. ఇండియన్ ఆర్మీ చేసిన సైనిక విన్యాసాలు ప్రపంచం మొత్తాన్ని నివ్వర పరిచాయని అన్నారు. భారత సైనిక శక్తిని పాకిస్తాన్ రుషి చూసిందన్నారు. సైన్యం సరిహద్దుల్లో కాపలా కాస్తుంటే 150 కోట్ల మంది భారతీయులు సుఖంగా నిద్రపోతున్నారన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. వీరమరణం పొందిన సైనికులకు వందనాలు అన్నారు. సైన్యం తమ వీరోచిత పోరాటంతో అద్భుతమైన విజయాలను సాధించిందన్నారు. ప్రతి భారతీయుడు సైన్యానికి కృతజ్ఞులై ఉండాలన్నారు. ప్రజలందరూ సైనికులను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో వందలాది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు పాండురంగ శ్రీను, యరపతినేని నిఖిల్, కనిగిరి శ్రీనివాస్, సయ్యద్ అమిర్ అలీ, జనసేన నాయకులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## సత్తెనపల్లిలో ఇస్కాన్ ఆధ్యాత్మిక శిక్షణ పూర్తి..



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** పట్టణంలో ఇస్కాన్ టెంపుల్ నరసరావుపేట వారి ఆధ్వర్యంలో ఇస్కాన్ అవుట్ పోస్ట్ నందు వేసవికాలంలో ఆధ్యాత్మిక శిక్షణ ఆదివారం వరకు నిర్వహించినారు. దీనికి కో -ఆర్డినేటర్‌గా ఇస్కాన్ నరసరావుపేట నుండి వైష్ణవ కృపదాస్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు ప్రతిరోజు ఉదయం 10 గంటలకు 12 గంటల భగవద్గీత శ్లోకాల పారా యణము, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్స్, మృదంగము, కరతాళ కిర్తనలు, శ్లోకాల జపం నేర్పించారు. పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొని చాలా విషయాలు నేర్చుకోవడం జరిగింది. సనాతన దర్మం, సామాజిక విలువలు, మంచి లక్షణాలు గురించి ఈ సందర్భంగా పిల్లలకు నేర్పించారు.

## సామూహిక ఉచిత సున్తీ కార్యక్రమం



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణంలో ముస్లిం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక షాదిఖానా లో ఉచిత ఖత్నా ( సున్తీ ) కార్యక్రమం నిర్వహించారు. పిడుగురాళ్ల పరిసర ప్రాంతాల్లో ఉన్న ముస్లిం పిల్లలకు ఉచితంగా సున్తీ నిర్వహించి, వారికి మందులు సరుకుల కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ముస్లిం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ముజీబ్ మాట్లాడుతూ.. పిడుగురాళ్ల పట్టణంలో మొట్టమొదటి సారిగా ఉచితముగా సామూహిక సున్తీ కార్యక్రమం నిర్వహించామని, 37 మంది పిల్లలకు అనుభవజ్ఞులైన వైద్యులచే సున్తీ కార్యక్రమం నిర్వహించామన్నారు. అనంతరం పట్టణ మైనారిటీ నాయకులు బాబా వలి, రజాక్, అబ్దుల్ గని, మస్తాన్ వలి, అబ్దుల్లా ,తదితరులు బాధ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఆరిఫ్, ఎస్టీవీ బాషా ,మున్నా, హాఫీజ్ తాజుద్దీన్, ఇర్షాద్, సలీం, అమీర్ ఖాన్, రఫీ, సలాం, కరిముల్ల, నన్నేస, సైదా, ఇమ్రాన్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత ఉద్యమ రచయిత కలేకూరి ప్రసాద్ 12వ వర్ధంతి వేడుకలు



**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :** దళిత ఉద్యమ సినీ గేయ రచయిత,కలేకూరి ప్రసాద్ 12వ వర్ధంతి వేడుకలు శనివారం గుంటూరు నగరంలోని,లాడ్జి సెంటర్ నందు గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వి.సి.కె పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్ ముఖ్యఅతిథిగా హాజరై పూలమాలలతో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులను తన ఉద్యమ పాటల ద్వారా అందర్నీ సంఘటితం చేసిన వ్యక్తి కలేకూరి ప్రసాద్ అన్నారు. ఆయన పాటల రచయితగా దళిత ఉద్యమాన్ని కంచికచర్ల కోటేసు నుంచి,కారంచేడు, చుండూరు,నీరుకొండ ఉప్పర వంటి ఉద్యమాలకు పాటలు రాసి పాటలు పాడి,సినీ గేయ రచయితగా ఎన్నో సినిమా పాటలు రాసి "నేను అమరున్నీ కాదు, ఎగిరే దిక్కార పదార్థాన్ని" అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భీమ్ సేన్ సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లపు నీలాంబరం, చార్వాక యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చిన్నం డేవిడ్ విలియమ్స్, తిప్ప బత్తుల గోవిందు, కొరివి రజిని,కారం శెట్టి గోపి,దాసరి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఈరోజు ఉదయం 8 గంటలకు నరసరావుపేట పట్టణంలో స్థానిక నిమ్మతోటలోని శ్రీ సిల్మన్ మెమోరియల్ మున్సిపల్ ప్రైమరీ స్కూల్ నందు నార్ల ఫౌండేషన్ మరియు మూడో వార్డు తెలుగుదేశం పార్టీ మరియు డాక్టర్ రామలింగారెడ్డి మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వారి ఉమ్మడి సౌజన్యంతో మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు స్థానిక నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మరియు నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం అరవిందబాబు,మాట్లాడుతూ నార్ల ఫౌండేషన్ మరియు మూడో వార్డు తెలుగుదేశం పార్టీ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా ఆనందకరంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ శ్రీ ల్యాబ్స్ బ్లడ్ టెస్ట్ షుగర్ టెస్ట్ లేక్షన న్యూట్రిషన్ సెంటర్ వారు బిఎంఐ బాడీ చెకప్ తో పాటు అన్ని రకాల కంటి పరీక్షలు నిర్వహించి రోగులకి ఉచితంగా మందులను అందించడం జరిగింది. ఈ శిబిరంలో 200 మంది కంటికి సంబంధించిన వైద్య పరీక్షలు చేయించుకొని డాక్టర్ చెంచిరెడ్డి సూచనలు మేరకు ఉచితంగా మందులు తీసుకున్నారు. వారిలో 46 మందికి కంటి చికిత్సలను త్వరలోనే ఉచితముగా చేస్తామని డాక్టర్ చెంచు రెడ్డి తెలియజేశారు. అలాగే డాక్టర్ రామలింగారెడ్డి విజన్ కంటి హాస్పటల్ మేనేజర్ వీరయ్య ఈ కార్యక్రమాన్ని దగ్గర ఉండి పర్యవేక్షించారు. కార్యక్రమంలో నార్ల ఫౌండేషన్ నిర్వాహకులు నార్ల మారుతి బాబు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొన్ని బ్రహ్మయ్య వాసిరెడ్డి రవి రామచంద్ర ప్రసాద్ అల్లం శెట్టి మోహన్ రావు, రంగశెట్టి రామకృష్ణ పూనాటి శ్రీనివాసరావు బండారుపల్లి విశ్వేశ్వరరావు గాడిపత్తి సురేష్ కపిలవాయి విజయకుమార్ ఆతోట నరసింహారావు ప్రవల్లిక సత్యం ఐ టి డి పి నాగవరపు ప్రసాద్, గంగుల పెద్దిరెడ్డి కొర్లపాటి సంజీవరావు మడక ప్రసాద్, షేక్ బడే బాబు షేక్ మాబు ఇన్నయ్య గుర్రం సుబ్రమణ్యం కాకుమాను శ్రీనివాసరావు లింగ అంజయ్య ఎంపరాల కాసిం, పూతోట వంశి గణేష్ శారద డాక్టర్ రాంప్రసాద్ కోటా సుబ్రహ్మణ్యం సయ్యద్ భాష ఉప్పుతోళ్ల అర్జున్ వేముల అంకారావు ఎస్ఎంఎస్ జానీ దమ్మాటి శ్రీను కోలా సంజీవరావు, ఏటీఎం మంజూరు వలి, రాచర్ల వేణు షేక్ బాజీ, వంకాయలపాటి రవి ఆవుల వెంకటరమణ సంకుల చంద్రశేఖర్ బుజ్జిగాడు ఎస్ఎంఎస్ బుజ్జి షేక్ హాసిని ఆర్ పి గర్నెపూడి ఝాన్సీ నార్ల చైతన్య నార్ల కిరణ్ అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# కలం ద్వారా సమస్యలు పరిష్కరించిన ఆర్.ఎస్. గోపాలకృష్ణ



**తెనాలి, మేజర్ న్యూస్ :** సమాజంలో నెలకొన్న సమస్యలను తన కలం ద్వారా పరిష్కార మార్గం చూపిన గొప్ప వ్యక్తి ఆర్. ఎన్.గోపాలకృష్ణ అని, ఆయన పేరు మీద వచ్చే ఏడాది నుండి స్మారక జర్నలిస్టు అవార్డు ప్రధానం చేయనున్నట్లు సినీ దర్శకులు దిలీప్ రాజా పేర్కొన్నారు. ఆదివారం స్థానిక రామలింగేశ్వరపేట గురవయ్య కాలనీ సమీపంలో గల బ్రాహ్మణ అపర కర్మ శాల సమావేశపు హాల్ నందు సీనియర్ పాత్రికేయులు, విశ్రాంత ఉపాధ్యాయులు గోపాలకృష్ణ ప్రథమ వర్ధంతి పురస్కరించుకుని సంస్మరణ సభ నిర్వహించారు. అర్చక సంఘం నాయకులు మేడూరి శ్రీనివాస మూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోపాలకృష్ణ చిత్రపటానికి పలు రంగాల ప్రముఖులు, పాత్రికేయులు, వైఖానస సంఘీయులు పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దిలీప్ రాజా మాట్లాడుతూ సమాజంలో ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకు రావడంలో గోపాలకృష్ణ శైలి విభిన్నమన్నారు. పాత్రికేయ రంగంలో విశేష సేవలు అందించిన గోపాలకృష్ణ పేరుతో రానున్న సంవత్సరం నుండి స్మారక జర్నలిస్ట్ అవార్డు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. పాత్రికేయునిగా, ఉపాధ్యాయునిగా, వైఖానస పండితునిగా గోపాలకృష్ణ నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు మాట్లాడుతూ ఆర్. ఎన్.గోపాలకృష్ణ తన జీవన ప్రయాణంలో రాజకీయాల వైపు నడిపించిన గురుతుల్యులని పేర్కొన్నారు. ఆయన లేని లోటు తీరనదాన్నారు. వైకుంఠపురం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ వేమూరు విజయభాస్కర్, వైఖానస సంఘం నాయకులు డాక్టర్ నారాయణ వేణుగోపాల్, డాక్టర్ తమరిస అనంతాచార్యులు, పలువురు ప్రముఖులు ఆర్ . ఎన్.గోపాలకృష్ణ సేవలను కొనియాడారు. గోపాల కృష్ణ కుటుంబ సభ్యులు అద్దేపల్లి హరికృష్ణ ,ఆర్ వి కిరణ్ కుమార్ లు మాట్లాడుతూ విభిన్న అంశాల్లో ప్రతిభావంతులైన గోపాలకృష్ణ ను విలువలు కలిగిన జర్నలిస్టుగా గుర్తించి ఆయన కాంస్య విగ్రహాన్ని పట్టణంలో ఏర్పాటు చేసేందుకు సంకల్పించారు. విగ్రహ ఏర్పాటుకు పాత్రికేయ మిత్రులు సమిష్టి భాగస్వామం వహించాలని కోరారు. కార్యక్రమంలో గోపాలకృష్ణ కుటుంబ సభ్యులు రొంపిచర్ల శ్రీనివాస మూర్తి, వేదాంతం విష్ణు భట్టాచార్యులు, అద్దేపల్లి యోగా నంద శ్రీనివాస్, అద్దెపల్లి హరికృష్ణ, దీవి అజిత్ కుమార్ ,అగ్నిహోత్రం సునీల్, సీనియర్ పాత్రికేయులు బి. ఎల్.నారాయణ, ఎస్.ఎస్. జహీర్, వెంకటేశ్వరావు, సత్యదేవ్,అర్చక సంఘ నాయకులు డాక్టర్ తమిరిస అనంతాచార్యులు, తమిరిస రఘు, వేదాంతం మాధవ్ కుమార్, నారాయణం కమల కుమార్ , దీవి యోగానంద చక్రవర్తి, ప్రముఖ శిల్పి అక్కల రామకృష్ణ, నాయకులు శివారెడ్డి,పలువురు సీనియర్ పాత్రికేయులు, పలు రంగాల ప్రముఖులు , వైఖానస సంఘీయులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలి : సిఐ వినోద్ కుమార్



**మంగళగిరి మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహన చోదకులు, ప్రయాణం చేసే వారు విధిగా రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలని మంగళగిరి పట్టణ సీఐ డి వినోద్ కుమార్ సూచించారు. నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న జరిమానాలను వసూలు చేసేందుకు సీఐ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పాత బస్టాండ్ సెంటర్లో ఆదివారం సాయంత్రం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వినోద్ కుమార్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత నిబంధనలను పాటించకుండా రాకపోకలు సాగించిన వారికి జరిమానా విధించడం జరిగిందని గతంలో విధించిన ఈ జరిమానాలను కట్టకుండా తిరిగే వారి వద్ద నుంచి వసూలు చేసేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన, జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో అనేక మంది కేవలం నిబంధనలు పాటించకపోవడం కారణంగానే ప్రాణాలను విడిచారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వలన కుటుంబానికి కన్నీటి వ్యథ మిగులుతుందని ఆయన పేర్కొన్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసే వారు హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాలలో వెళ్లేవారు సీటు బెల్టు విధిగా ధరించాలని సూచించారు. ద్విచక్ర వాహనంపై ఇద్దరుకు మించి ప్రయాణించకూడదని తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. పరిమితికి మించిన వేగం తో వెళ్లకూడదని అన్నారు. నిబంధనలను పాటించి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఎస్సై నాయక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మీ భద్రతే - మా బాధ్యత





**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఈ రోజు పల్నాడు జిల్లా వ్యాప్తంగా యాంటీ సపటైజ్ లో భాగంగా బస్టాండ్,రైల్వే స్టేషన్ లాడ్జి ల చెకింగ్ మరియు వాహనాల తనిఖీ నిర్వహించిన పల్నాడు జిల్లా పోలీసులు పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఈరోజు బి డి టీం, డాగ్ స్క్వాడ్ మరియు లోకల్ పోలీసు వారు మధ్యాహ్నం నుండి లాడ్జిలు మరియు వాహన తనిఖీలు, ఆంటీ సబ్టేజ్ గురించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. జిల్లాలో ప్రజాశాంతికి భంగం కలిగించిన, మద్యం సేవించి వాహనాలు నడిపిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ మందు బాబు లను హెచ్చరించారు. ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ప్రధాన రహదారులపై పోలీసు అధికారులు సిబ్బంది విస్తృత తనిఖీలు చేపట్టారు. ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై దాడులు చేయాలని, వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు, సిబ్బంది వారి స్టేషన్ పరిధిలోదాడుల నిర్వహించారు. ప్రజల భద్రతను మెరుగుపరిచేలా, నేరాల నియంత్రణ కోసం, శాంతి భద్రతల పరిరక్షణకు దోహదపడేలా ఈ డ్రైవ్ ముఖ్యంగా అమలు చేయబడింది. లాడ్జీ లలో పోలీసులు ప్రతి గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, లాడ్జీ లలో బస చేసిన వ్యక్తులను ప్రశ్నిస్తూ వారి వివరాలపై ఆరా తీశారు. లాడ్జీ లలోని రిజిస్టర్ లను పరిశీలిస్తూ లాడ్జీ లలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లాడ్జీల నిర్వాహకులు అనుమానితులను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారఅందించాలని సూచించారు. లాడ్జి పరిసరాలు స్పష్టంగా కనిపించేలా సి.సి కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను తనిఖీ చేసి, వారి గుర్తింపు వివరాలను నమోదు చేశారు. లాడ్జీ లలో నిర్ధారణ లేకుండా బస చేస్తున్న వారిని, రిజిస్ట్రేషన్ లేకుండా గదులు కేటాయించే వారిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఖాళీ ప్రదేశాలు శివారు ప్రాంతాల్లోను, నగర శివారు ప్రాంతాల్లోను, బహిరంగంగా మద్యం సేవించిన వారిపై పోలీసు అధికారులు,దాడులు నిర్వహించి, కేసులు నమోదు చేస్తున్నారు. వాహన తనిఖీలు చేపట్టిన పోలీసు అధికారులు, సిబ్బంది రహదారి భద్రత నిబంధనలను ఉల్లంఘించి వాహనాలు నడిపిన వాహనదారుల పై కేసులు నమోదు చేసారు. రైల్వే స్టేషన్ మరియు బస్టాండ్ నందు ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అసాంఘిక శక్తులు దాగి ఉండే అవకాశాలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

# ఎన్టీఆర్ జయంతి సందర్భంగా వినుకొండలో నాటకోత్సవాలు: జీవీ



వినుకొండ మేజర్ న్యూస్ : మహానటుడు, తెదేపా వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతిని పురస్కరించుకుని వినుకొండలో నాటకోత్సవాలు నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. నందమూరి తారక రామారావు కళా పరిషత్ కార్యవర్గం ఆధ్వర్యంలో వినుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 3 రోజులపాటు నాటకోత్సవాలు, ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్టీఆర్ కళా పరిషత్ గౌరవ అధ్యక్షులుగా కూడా ఉన్న జీవీ ఆదివా రం ఈమేరకు సతీసమేతంగా... నాటకోత్సవాలు, వజ్రోత్సవ వేడుకల కర పత్రాలు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ నంది అవార్డులు పొందిన చక్కటి నాటికలను వినుకొండలో ప్రదర్శించనున్నారని చెప్పారు. జనరల్ బోగి, కిడ్నాప్ నాటిక, యువభేరి వారి నా శత్రువు, హక్కు, స్వేచ్ఛ, దేవరాగం, దొందూ.. దొందే వంటి ప్రజాదరణ పొందిన నాటికలను ప్రదర్శించబోతున్నారని వెల్లడించారు. సోమవారం నుంచి నుంచి ఈ నెల 21 వరకు రోజుకు 2నాటికల చొప్పున ప్రదర్శిస్తారని, ఉత్తమ ప్రదర్శన చేసిన వారికి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. రాత్రి 7.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ నాటకోత్సవాలకు వినుకొండ పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు విచ్చేయాలని ఆహ్వానించారు. అనంతరం జీవీ సతీమణి లీలావతి మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపం ఎన్టీఆర్ అన్నారు. ఆయనను స్మరిస్తూ నాటకోత్సవాలు నిర్వహించడం చాలా మంచి విషయంగా పేర్కొన్నారు. ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావుడని, నటుడిగానే కాకుండా గొప్ప పరిపాలకుడిగా, ప్రజా నాయకుడిగా తెలుగు జాతికి అందించిన సేవలు అపారమని కొనియాడారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆయనకు ఘనమైన నివాళి అర్పించినట్లుగా భావిస్తున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు సహా పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నేడు నరసరావుపేటలో మినీ మహానాడు




**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:** నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు క్యాంపు కార్యాలయం ప్రతినిధి ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 19న సోమవారం ఉదయం 10:00 గంటలకు భువనచంద్ర టౌన్ హాల్ వేడుకలు ఘనంగా చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఇంచార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు, నరసరావుపేట శాసనసభ్యులు డా”చదలవాడ అరవింద బాబు పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ, రాష్ట్ర గ్రంధాలయాల చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, జిల్లా నియోజకవర్గం పార్టీ నేతలు హాజరవుతారని చెప్పారు. కావున తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు మహిళలు అభిమానులు భారీ ఎత్తున తరలిరావాలని కోరారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన




**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలో నిమ్మతోటలోని శ్రీ సిల్మన్ మెమోరియల్ మున్సిపల్ ప్రైమరీ స్కూల్ నందు నార్ల ఫౌండేషన్, మూడో వార్డు తెలుగుదేశం పార్టీ , డాక్టర్ రామలింగారెడ్డి మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ముఖ్య అతిథులుగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు విచ్చేశారు. అరవిందబాబు మాట్లాడుతూ.. ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా ఆనందకరంగా ఉందన్నారు. విజయ్ శ్రీ ల్యాబ్స్ బ్లడ్ టెస్ట్ షుగర్ టెస్ట్ లేక్షన న్యూట్రిషన్ సెంటర్ వారు బిఎంఐ బాడీ చెకప్ తో పాటు అన్ని రకాల కంటి పరీక్షలు రోగులకి నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను అందించడం జరిగింది. ఈ శిబిరంలో 200 మంది కంటికి సంబంధించిన వైద్య పరీక్షలు చేయించుకొని డాక్టర్ చెంచిరెడ్డి సూచనలు తీసుకున్నారు. 46 మందికి కంటి చికిత్సలను త్వరలోనే ఉచితముగా చేస్తామని డాక్టర్ తెలియజేశారు. అలాగే డాక్టర్ రామలింగారెడ్డి విజన్ కంటి హాస్పటల్ మేనేజర్ వీరయ్య ఈ కార్యక్రమాన్ని దగ్గర ఉండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నార్ల ఫౌండేషన్ నిర్వాహకులు నార్ల మారుతి బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి, రామచంద్రప్రసాద్, అల్లంశెట్టి మోహన్ రావు, రంగశెట్టి రామకృష్ణ, పూనాటి శ్రీనివాసరావు, బండారుపల్లి విశ్వేశ్వరరావు, గాడిపత్తి సురేష్, కపిలవాయి విజయకుమార్ , ఆతోట నరసింహారావు, ప్రవల్లిక సత్యం, ఐ టి డి పి నాగవరపు ప్రసాద్, గంగుల పెద్దిరెడ్డి కొర్లపాటి సంజీవరావు ,మడక ప్రసాద్, షేక్ బడే బాబు, షేక్ మాబు, ఇన్నయ్య ,గుర్రం సుబ్రమణ్యం, కాకుమాను శ్రీనివాసరావు, లింగ అంజయ్య, ఎంపరాల కాసిం, పూతోట వంశి, గణేష్ ,శారద , డాక్టర్ రాంప్రసాద్, కోటా సుబ్రహ్మణ్యం, సయ్యద్ బాషా, ఉప్పుతోళ్ల అర్జున్, వేముల అంకారావు ,ఎస్ఎంఎస్ జానీ , దమ్మాటి శ్రీను ,కోలా సంజీవరావు, ఏటీఎం మంజూరు వలి, రాచర్ల వేణు షేక్ బాజీ, వంకాయలపాటి రవి ,ఆవుల వెంకటరమణ , సంకుల చంద్రశేఖర్, బుజ్జిగాడు ,ఎస్ఎంఎస్ బుజ్జి, షేక్ హాసిని ,ఆర్ పి గర్నెపూడి ఝాన్సీ ,నార్ల చైతన్య ,నార్ల కిరణ్ ,అక్షయ్ పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**రెంటచింతల మేజర్ న్యూస్ :** మండలంలోని పాల్వాయి జంక్షన్ నర్సరీలో శనివారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం గుర్తించినట్లు ఎస్సై నాగార్జున తెలిపారు మధ్యలో పురుగుల మందు కలిపి తాగి మృతి చెందాడున్నారు కుడివైపు గాయం ఉందన్నారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గుర్తు తెలియని మృతదేహం



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** పాత గుంటూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మణిపురం బ్రిడ్జి మెట్ల పైనుండి మగ వ్యక్తి పడి మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ కు చెందిన ఓ మగ వ్యక్తి (28) మణిపురం బ్రిడ్జి మెట్ల పైనుండి పడి మృతి చెందినట్లు పాత గుంటూరు సీఐ వై.వి.సోమయ్య తెలిపారు. సదరు మృతదేహాన్ని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపర్చినట్లు తెలిపారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది. మృతుడు ఆచూకీ తెలిసిన వారు పాత గుంటూరు పోలీసులకు సమాచారం తెలియజేయవలసిందిగా కోరారు. పాత గుంటూరు పోలీస్ 8688831325 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సీఐ వైవి సోమయ్య విజ్ఞప్తి చేశారు.

# జిల్లాలో తేలికపాటి వర్షాలు

**త్వరలో కేరళ తీరాన్ని తాకనున్న ఋతుపవనాల**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



నైరుతీ రుతుపవనాలు జోరుమీదున్నాయి. నైరుతీ రుతు పవనాలు దూసుకువచ్చేందుకు అనుకూలమైన వాతావరణం ఉందని భారత వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఇప్పుడు నైరుతీ రుతుపవనాలు దక్షిణ అరేబియా సముద్రంలోని కొన్ని ప్రాతాలకు రానున్నాయి. అలాగే శ్రీలంక కింద ప్రాంతం, మాల్దీవులు, బంగాళాఖాతం దక్షిణ ప్రాంతం, అండమాన్ దీవులు, అండమాన్ సముద్రం అంతటా నైరుతీ రుతుపవనాలు విస్తరిస్తున్నాయి. రానున్న రెండు మూడు రోజుల్లో ఇవి మధ్య బంగాళాకాతంలోకి కూడా వస్తాయని ఐఎండీ తెలిపింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఒక ఆవర్తనం ఉండటంతో మేఘాలు సముద్ర మట్టం నుంచి 3.1 కిలోమీటర్ల ఎత్తులో మొదలై...5.8కిలోమీటర్ల వరకు విస్తరించి ఉన్నాయి. అలాగే మరో ఆవర్తనం..మధ్య బంగాళాఖాతంలో ఏర్పడింది. ఇది కోస్తాంధ్రకు దగ్గరలోనే ఉంది. దీని వల్ల సముద్ర మట్టం నుంచి 1.5కిలోమీటర్ల ఎత్తులో మేఘాటు, గాలులు గుండ్రంగా తిరుగుతున్నాయి. ఈ ఆవర్తనం త్వరలో అల్పపీడనంగా మారి తర్వాత తుపానుగా మారుతుందని అంచనా వేస్తున్నారు. దీనికి ఆట్రెడి శక్తి అనే పేరును కూడా పెట్టారు. ఈ శక్తి తుపాన్ వచ్చే రెండు వారాలపాటూ ప్రభావం చూపిస్తుందని అంచనా వేసింది. ఇక వచ్చే వారం రోజులపాటు ఏపీ, తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు చాలా చోట్ల కురుస్తాయి. ఉరుములు, మెరుపులు, పిడుగులు పడతాయి. పిడుగుల శబ్దం చాలా ఎక్కువగా ఉంటుంది.గాలి వేగం గంటకు 30 నుంచి 50కిలోమీటర్లు ఉంటుంది. నేడు తెలుగు రాష్ట్రాల్లో గాలుల వేగం ఎక్కువగా ఉంటుంది. గంటకు 50 నుంచి 60కిలోమీటర్లు ఒక్కోసారి గంటకు 70 కిలోమీటర్ల వరకు ఉంటుందని ఐఎండీ తెలిపింది. రాయలసీమలో 19, 20 తేదీల్లో కూడా భయంకర ఈదురుగాలులు వీస్తాయని ఐఎండీ తెలిపింది. ఇక ఇటు తెలంగాణలో రోజంతా మేఘాలు పరుగులు పెడుతుంటాయి. సాయంత్రం4 తర్వాత వాతావరణం అల్లకల్లోలంగా మారే అవకాశం ఉంది. తర్వాత వర్షం మొదలవుతుంది. హైదరాబాద్ సహా తెలంగాణలోని 80శాతం ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురుస్తుంది. పశ్చిమ తెలంగాణలోని చాలా ప్రాంతాల్లో భారీ వర్షం పడుతుంది. ఇలా అర్ధరాత్రి వరకు కురవనుంది.భీకర గాలులు కూడా వీస్తాయి. ఏపీలోనూ రోజంతా మేఘాలు ఉంటాయి. మధ్యాహ్నం 3 తర్వాత తిరుపతి, చిత్తూరు ప్రాంతాల్లో వాన షురూ అవుతుంది. అది అంతకంతకూ పెరుగుతుంది. రాయలసీమలో చాలా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయి. అలా రాత్రిమొత్తం కురుస్తూనే ఉంటుంది. ఆదివారం తెల్లవారుజామున 3 గంటల వరకు రాయలసీమలో వాన పడుతూనే ఉంటుంది. ఉత్తరాంధ్ర నేడు సాయంత్రం 4గంటలకు వర్షం మొదలై..భారీ వర్షంగా మారుతుంది. రాత్రి 8గంటల వరకు కురుస్తుంది. కోస్తాంధ్రలో నేడు సాయంత్రం జల్లులు కురిసే అవకాశం ఉంది.

# పల్నాడు ప్రజల రుణం తీర్చుకుంటా..

**ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, గురజాల ఎమ్మెల్యే యరపతినేని**





**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణంలోని నందమూరి తారక రామారావు వ్యవసాయ మార్కెట్ యార్డు నందు మినీ మహానాడు ఘనంగా నిర్వహించారు. పిడుగురాళ్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు పాండురంగ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన మినీ మహానాడుకు నరసరావు పేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవ రాయలు, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు , తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి, గురజాల నియోజకవర్గ పరిశీలకులు కల్లం రాజశేఖరరెడ్డి, యువ నాయకులు యరపతినేని నిఖిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాని ఆవిష్కరించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు ప్రతిమకి పూల మాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపి శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ పల్నాటి ప్రజల దాహార్తిని తీర్చే ప్రాజెక్టుగా బొల్లాపల్లి రిజర్వాయర్ నిర్మాణం జరగాలని, మహానాడులో ప్రజాప్రతినిధులు అందరితో కలిపి తీర్మానం ప్రవేశపెడతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలలో భాగంగా పెన్షన్లకు రూ .2,500 కోట్లు రూపాయలు నెలకు వెచ్చిస్తుందన్నారు. పల్నాటి ప్రాంతంలో అభివృద్ధిలో భాగంగా వినుకొండ అమరావతి నాలుగు లైన్ల రహదారి గాను, పేరేచర్ల కొండమోడు నాలుగు లైన్లు రహదారి గా అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటికే నడికుడి - మాచర్ల రహదారి నాలుగు లైన్లుగా అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. పిడుగురాళ్ల జానపాడు రైల్వే ఓవర్ బ్రిడ్జినిరెండుసంవత్సరములలో పూర్తి చేస్తామన్నారు. పల్నాడు ప్రాంత ప్రజలు నాకు కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పల్నాటి ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాలు అరాచక పాలన సాగిందని, దాని నుంచి విముక్తి పొంది కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఒక ఏడాది గడిచిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో తప్పులు చేసిన వారిని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గత వైసీపీ పాలనలో 11 మంది టీడీపీ కార్యకర్తలను హతమార్చారని, 8 మంది చిన్నారులు నీటి గుంటలో పడి చావటానికి కారకులైన వైసీపీ ప్రభుత్వం, వైసీపీ పాలనలో వారి అరాచకాలకు నిదర్శనంగా వందలాది కుటుంబాలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు గ్రామాలు వదిలి వెళ్లాల్సి వచ్చింది అన్నారు.ఈనెల 27, 28, 29 న కడపలో జరగనున్న "మహానాడు" కార్యక్రమంలో గురజాల నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో పాల్గొని, మహానాడు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చెయ్యాలని యరపతినేని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ టీటీడీ బోర్డు మెంబర్ జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ.. తెలుగుజాతి ఆత్మగౌరవం నినాదంతో ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారు. రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పుతున్న టువంటి నూతన పరిశ్రమలలో బీసీలకు సముచిత సముచిత స్థానం, రాయితీలు కల్పించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ల కల్పనలో పారదర్శకత లోపించిందన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, జనాభా ఉన్నచోట వారికి రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో కల్పించాలన్నారు. వాటిని సరిదిద్దాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గురజాల నియోజకవర్గం లోని అన్ని మండలాల మండల పార్టీ కన్వీనర్లు, రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గ, మండల/పట్టణ, గ్రామ/వార్డు స్థాయిల్లో వివిధ హోదాల్లో ఉన్నటువంటి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, విద్యావంతులు పాల్గొన్నారు.



18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.
ధ:... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్: 9705554777

నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
"నేటి దినపత్రిక సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

పి. బాలు (చిన కొండయ్య) — బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు — గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) — స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు — సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్ : 9030880455
జి.హిరన్మాయి(కన్నల్) — నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి — దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327
శేషగిరి రాజు — మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201
వై.ఏసుబాబు — గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు — సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951
చెవుల రంగారావు — మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635
యం.కృష్ణ — మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149
వి.రవికుమార్ — తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200
డి. చైతన్య — వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453
ఎస్.కె.రఫీ — చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 99493352147
జి.ఏలియా — ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959
బి.సాంబశివరావు — రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676
రమేష్ — దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు — పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840
కె.నాగరాజు — రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000
డి.రమేష్ — ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ — నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ — శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737
అక్కిరెడ్డి — నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987
లక్ష్మీనారాయణ — రెంటచింతల రిపోర్టర్ సెల్ : 800079075
వి.వెంకటరెడ్డి — బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991
పి.వెంకటేశ్వర్లు — దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ — వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ — గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538
షేక్ నాగూర్ — నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు — మాచవరం రిపోర్టర్ సెల్: 6303775169
సి.హెచ్.ప్రసాద్ — గుంటూరు సిటీ రిపోర్టర్ సెల్: 8125309319
పి.ఆనంద్ — వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239
జి.బాలాజీ — తాడికొండ రిపోర్టర్ సెల్ : 9603424824
రమేష్ — నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600
తేళ్ల రవీంద్రబాబు — గుంటూరు రిపోర్టర్ సెల్ : 7396234032
డి.మల్లికార్జునరావు — యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441
"నేటి దినపత్రిక సూర్య" ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.